**Singers:** Chaitra, Anuj Guruwara, Hema Chandra **Music Director:** Selva Ganesh

చూపులతో చూపులతో గుండెను నమిలినదెవరో చికి చికి బేబీ
నవ్వులతో నవ్వులతో చెంతకు లాగిందెవరో చికి చికి బేబీ
కనులనే కలుపుతూ రుస రుసరుస లాడినదెవరో వయసుతో చిలిపిగా గుస గుస లాడినదెవరో
ఎవరో ఎవరో చికి చికి బేబీ ఎదనే పిలిచే చెలిమెవరో ఎవరో ఎవరో చికి చికి బేబీ ఎదుటే నిలిచే అధిదెవరో
ఎద తలుపులు ఇపుడీవేల తెరిచినదెవరో పసి మనసును వరదయ్యేలా తడిపినదెవరో

ఇన్ని నాళ్ళు దారి కానరాని తికమకలోన వెంటాడుతున్న తపనెవరో
సూది లాంటి చూపు గుచ్చుతున్న చుర చూరలోన నన్నల్లుకున్న తలపెవరో
ఎందుకీ భాదని ఆశ చంపుకున్నా నన్నిలా ముందుకే తోసెవ్వరో
బెట్టుగా ఉన్నా గుట్టు విప్పకున్నా గుండెనే తీయగా కోసెనెవరో
అడుగులు సాగే మలుపులలో మదినే తరిమే మాయెవరో
అలజడి రేగే హృదయంలో అలలై ఎగిసే హాయెవరో
ఎవరో ఎవరో చికి చికి బేబీ ఎదనే పిలిచే చెలిమెవరో ఎవరో ఎవరో చికి చికి బేబీ ఎదుటే నిలిచే అధిదెవరో

పళ్ళు నురుక్కుంటూ పెంచుకున్న కలహములోన పంచారు తీపి కలలెవరో
కట్టు తప్పానంటూ కాచుకున్న పరువములోన పేశారు కొత్త వలలెవరో
కు కు కు కోరుకున్న వేళలో కొంగునంటనీక ఊహలే రేపిన ఊయలెవ్వరో
వేరుగా ఉన్నా వెంట సాగుతున్నా వెచ్చగా తాకిన ఊపిరెవ్వరో
జగడములోను చేరి సగమై జతగా నడిచే తోడెవరో అడగ ముందే ముదిపడుతూ అడుగే కలిపే వారెవరో
ఎవరో ఎవరో చికి చికి బేబీ ఎదనే పిలిచే చెలిమెవరో ఎవరో ఎవరో చికి చికి బేబీ ఎదుటే నిలిచే అధిదెవరో

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy